‘ఇంత బక్కప్రాణం రాసిన ఓ పుస్తకం... యుద్ధానికి దారితీసిందంటే నమ్మలేకపోతున్నాను’ - అమెరికన్ అధ్యక్షులలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన అబ్రహం లింకన్ అన్న మాటలివి. అంకుల్ టామ్స్ కేబిన్ పుస్తకంతో బానిసత్వానికి వ్యతిరేకంగా భావోద్వేగాలను రగిలించి అమెరికాలో అంతర్యుద్ధానికి బాటలువేసిన హేరియట్ బీచర్ స్టోవె ఆ రచయిత్రి. లింకన్ ఆ మాటలు అన్నాడా లేదా అన్న విషయం మీద సందేహాలు ఉన్నా... ఆ పుస్తకం ప్రభావం మీద మాత్రం ఎవరికీ అనుమానం లేదు.

కవర్ స్టోరీ

అమెరికా అంతర్యుద్ధం ముగిసి బానిసత్వం రద్దయినా... నల్ల జాతీయుల పట్ల వివక్ష తగ్గలేదు. అది చాలా సందర్భాల్లో అధికారికంగానే ఉండేది. ఆ పరిస్థితిని మార్చింది మరో మహిళే. బస్సులో కొన్ని సీట్లలో (అవి ఖాళీగా ఉన్నా సరే) నల్ల జాతీయులు కూర్చోకూడదు అనే నిబంధనకు వ్యతిరేకంగా పోరాటం మొదలుపెట్టిన రోసా పార్క్స్ అనే మహిళను అమెరికన్ పౌరహక్కుల ఉద్యమానికి ఆద్యురాలిగా భావిస్తారు. చెప్పడం మొదలుపెడితే చరిత్రను మార్చిన ఇలాంటి మహిళల జాబితా చాలా పెద్దగానే ఉంటుంది.



# చరిత్రను చెక్కిన అతివలు

మేడం క్యూరీ నుంచి సావిత్రిబాయి పూలే వరకు లోకం దృష్టినే మార్చేసిన స్త్రీమూర్తులు ఎందరో! రచయిత్రి అంటే అగాథా క్రిస్టీ, రాణి అంటే రుద్రమ, వ్యోమగామి అంటే సునీతా విలియమ్స్... ఇలా ఏ రంగాన్ని తల్చుకున్నా ఓ మహిళ పేరు గుర్తుకొచ్చి తీరుతుంది. మరి మహిళ అన్న కారణంగానే ఎన్ని అద్భుతాలు సాధించినా కూడా పట్టించుకోని పేర్ల సంగతేంటి! వారిని గుర్తుచేసుకోవాల్సిన... అందరితో పంచుకోవాల్సిన సమయమిది!

... కె.సహస్ర